
# లవ్ ఎట్ ఫస్ట్ సైట్

## యన్నికల రమేష్



తెలుగు సినిమాలు చూసి.... చూసి ప్రేమ పాఠాలను బాగా ఆకళింపు చేసుకొని.... "లవ్ ఎట్ ఫస్ట్ సైట్" అన్న సినీప్రేమ సూక్తిని గ్రహించిన సుబ్బలక్ష్మి ఒకరోజు బస్‌స్టాప్‌లో పరిచయం అయిన అప్పారావును తొలిచూపులోనే లవ్వాడింది.

తెలుగు సినిమాలలో రిపీటెడ్ డైలాగులను బాగా వంటబట్టించుకున్న సుబ్బలక్ష్మి ఓ చల్లని సాయంత్రం ఐస్‌ఫ్రూట్ తింటూ "ఐ లవ్‌యూ అప్రాప్" అంటూ ముద్దుముద్దుగా పలుకుతూ సిగ్గుతో లుంగలు చుట్టుకుపోయింది.

ఆ మాటలు వినగానే అంతెత్తున ఎగిరిపడ్డ అప్రాప్-సినిమా హీరోలా ఓ స్టిల్ యిచ్చి "ఐ టూ లవ్ యూ సుబ్బులూ" అని ముక్కలు పుబ్బించి చెప్పి. ప్రక్కనే వున్న గడ్డిపువ్వు తెంపి ఆమెకు అందిస్తూ "మన ప్రేమకు చిహ్నంగా దీన్ని తీసుకో" అన్నాడు.

"మన ప్రేమకు చిహ్నంగా నువ్విచ్చిన ఈ కానుకను ఎప్పటికీ నా దగ్గరే వుంచుకుంటాను. యిది వాడినా. మాడినా ఎప్పటికీ నా గుండెలోనే పదిలంగా దాచుకుంటాను అప్రాప్"

అతను చూస్తుండగానే పమిట కొంగు తీసేసి. బ్లౌజ్‌ను వ్రేళ్ళతో ముందుకులాగి. ఆ ప్రేమకానుకను బ్లౌజ్ లోపల దాచుకుంది సుబ్బలక్ష్మి.

రబ్బరు బంతుల్లా.... పంపరపనస పండ్లలా నిగనిగలాడుతూ ముందుకు పొడుచుకొచ్చిన ఎత్తయిన మెత్తని అందాలను ఆబగ చూశాడు అప్రావ్.

"అమ్మదొంగా.... నువ్విలా చూస్తావని అనుకుంటూనే వున్నా. ఏమిటా చిలిపిచూపులు. ఆడవాళ్ల పమిట తీసినప్పుడు తొంగిచూడడానికి సిగ్గులేదూ"

అందంగా కసురుకుంటూ. జారిన పైటను జాగుచేస్తూ సర్దుకుంది సుబ్బులు.

ఆ పరువపు పొంకాలను గుడ్లు మిటకరించి చూసి గుటకలేస్తూ—

"సుబ్బులూ....మై డార్లింగ్ ఆ గడ్డిపువ్వును చూస్తుంటే నాకు జెలసీగ వుంది. నేనే ఆ గడ్డిపువ్వును అయితే ఎంత బాగుండేది...."

మునిపంటితో క్రింది పెదవిని కసిగా కొరుక్కున్నాడు.

"ఎందుకని?"

కనురెప్పలు రెపరెపలాడిస్తూ మార్దవంగా అడిగింది సుబ్బలక్ష్మి.

"ఎందుకేమిటీ....నేనే గనుక ఆ పువ్వునయితే ఎంచక్కా— హాయిగా వూగిసలాడేవాడిని కాదా"

ఆమె కళ్ళలోకి గుచ్చిచూశాడు అప్రాప్.

"ఛ...ఏమిటా పాడుమాటలు"

అచ్చం తెలుగు సినిమా హీరోయిన్‌లా సిగ్గులొలకబోసింది సుబ్బలక్ష్మి.

"యివి మాటలుకాదు సుబ్బులూ పంచదార మూటలు. నా హృదయంలోనుండి తన్నుకొస్తున్న ప్రేమపాటలు"

కవిత్వం జొప్పించాడు.

"నేనంటే అంత ప్రేమా?"

అప్పుడే మాటలు నేర్చుకున్నట్లు చిలక పలుకులు పలికింది సుబ్బలక్ష్మి"

"ప్రేమా.... అని మెల్లగా ప్రశ్నిస్తావేం సుబ్బులూ– ఇది మామూలు ప్రేమకాదు– ఘాటుప్రేమ. మసాలా దట్టించిన మటన్ కర్రీలా....ఘుమఘుమలాడే జింజర్ చికెన్‌లా ఘాటైనది నా ప్రేమ"

ప్రేమను గుప్పించాడు.

సుబ్బలక్ష్మి కిలకిలా నవ్వింది.

"నీ మీద నాకెంత యిదివుందో ఒక్కసారి విప్పిచూపించమంటావా"

ఉలిక్కిపడింది సుబ్బలక్ష్మి.

"ఏంటదీ....విప్పిచూపించేదీ?"

బెదరిన లేడిలా చూసింది.

"కవాటం.... నా హృదయ కవాటం సుబ్బులూ"

"ఎందుకూ? అందులో ఏముంది?" అమాయకంగా ప్రశ్నించింది.

"నా గుండెకాయలో యింకేం వుంటుంది ఫలించిన మన ప్రేమకాయ"

"నిజమా...."

"నీ మీద ఒట్టు సుబ్బులూ.... నా కళ్ళతో ఫ్లాష్ కొట్టి, నీ బొమ్మను నా గుండెలో అచ్చుగుద్దుకున్నాను. ఈ గుండె నీది.... ఈ శరీరం నీది....అసలు పైనుండి క్రిందివరకూ మొత్తం నీదే.... కాబట్టి నువ్వే పాలివ్వు సుబ్బులూ"

మరోసారి తృళ్ళపడింది సుబ్బలక్షి.

"ఛీ....పాడు....పాలివ్వడమేమిటీ"

శోభనపు పెళ్ళికూతురులా సిగ్గుపడింది.

"ఛ....ఛ నా ఉద్దేశం అదికాదు సుబ్బులూ ఈ ప్రేమదాసును నువ్వే ఏలుకో అంటున్నాను"

"ఆలాగ...." అంటూ నవ్వింది సుబ్బలక్ష్మి.

తర్వాత–

"నాలో ఏం చూసి ప్రేమించావు అప్రాప్?"

అరిగిపోయిన డైలాగ్ ఒకటి విసిరింది.

"నీలో ఏం తక్కువ సుబ్బులూ .... కాలిఫ్లవర్ కళ్ళు, బెండకాయ ముక్కు, టమాటాలాంటి బుగ్గలు, పండుమిరపలాంటి పెదాలూ



ఇతర తారల్లాగా నా గురించి ఎవరూ చెడుగా రాయరు. అందరిలా నేను వార్తల్లోకి ఎక్కేందుకు ప్రయత్నించను. షూటింగ్ అయిపోగానే హీరోలతో కలిసి పార్టీలకు, బార్‌లకు కాకుండా ఇంటికి వెళతాను.

—మీనాక్షిశేషాద్రి

గుమ్మడికాయలాంటి ఒళ్ళు. పాలకొల్లుబత్తాయిలాంటి....మ్....మ్...."

"నీళ్ళు నమిలాడు అప్రాప్.

ఆ వర్ణనకు ఒళ్ళంతా కదిలిపోయేలా, పరుషపు ధారాలు ఊగిపోయేలా పడీ పడీ నవ్వింది.

ఆమె నవ్వుతుంటే–

పైట జారింది.

నవ్వుతూనే పైట సర్దుకుంది.

కాని–

జిలుగు పైట మళ్ళీ జారింది.

సర్దుకుంది....

జారింది....

సర్దు

వుహుం.... ఈ సారి పైటను సర్దుకోనివ్వకుండా ఆమె చేతిని అలాగే పట్టుకొని–

"సుబ్బులూ....మై డార్లింగ్...." ఆవేశంగ అన్నాడు అప్రాప్.

తమకంతో చూసింది సుబ్బలక్ష్మి.

"సుబ్బులూ"

"అప్రాప్...."

"సుబ్బూ...."

అప్పు...."

యిద్దరూ తటాలున వాటేసుకున్నారు.

కొన్ని క్షణాలు-

ఆమె మెడను ముద్దెట్టుకుంటూ అతను.... అతని వీపును నిమురుతూ ఆమె కళ్ళు మూసుకొని తన్మయత్వంలో వుండిపోయారు.

అంతలో

చింతచెట్టు క్రిందవున్న గాడిద ఓండ్ర పెట్టింది.

ప్రక్కనే వున్న గజ్జికుక్క భౌ....భౌ.... అంటూ మొరిగింది.

యిద్దరూ వులిక్కిపడి ఈ లోకంలోకి వచ్చారు.

సిగ్గుతో ఒంగలు చుట్టుకుపోతూ దూరం జరిగింది సుబ్బలక్ష్మి.

హీరోలా కోరగ చూస్తూ....ఆ చూపుల తూపులతో చుట్టుకుపోయిన ఒంగలను సీదా చేయాలని ప్రయత్నించాడు అప్రాప్. కాని.... సాధ్యం కాలేదు.


అతని కళ్ళలోకి చూసి....చిన్నగా నవ్వి అక్కడ నుండి పారిపోయింది సుబ్బలక్ష్మి.

"చేతికందిన పిట్ట చేజారిపోయిందే...." అనుకుంటూ రసవత్తర ఘట్టన్ని రసాభాస చేసిన గాడిదను....గజ్జి కుక్కను కసిదీర తిట్టుకొని...." బెటర్‌లక్ నెక్ట్స్ టైం...." చెప్పుకొని నీరసంగా అక్కడ నుండి వెళ్ళిపోయాడు అప్రాప్.

❊ ❊ ❊

ఆ రాత్రి–

సుబ్బలక్ష్మికి నిద్రపట్టలేదు. పక్కమీద అసహనంగ దొర్లుతూ....వూహా జగత్తులో విహరించసాగింది.






రక్షించుటకు శక్తి లేనిచో సృష్టించుట మహా పాతకము. —కట్టమంచి రామలింగారెడ్డి

ఆ వూహా జగత్తులో-

అప్రావ్....

యువరాజులా గుర్రం మీద స్వారీ చేస్తూ....

అతని వెనకాల తను....అతనికి అతుక్కుపోతూ....

ఆ తరువాత యిద్దరూ క్రిందికి దిగి.... డ్యూయెట్ పాడుతూ డాన్స్ చేయసాగారు. ఆమె పెదుదుల మీద బాదుతూ....కౌగిట్లో ఎముకలు విరిచేస్తూ....ముద్దుల్లో ముంచెత్తుతూ....గిలిగింతలు పెడుతున్న అప్రావ్.... అచ్చు తెలుగు సినిమా హీరోలా....

సుబ్బలక్ష్మికి ఒళ్ళంతా ఆదోలా అయిపోయింది.

"తొందరగా తెల్లవారితే బాగుండును.... అప్రావ్‌ని కలిసి ఈ కలంతా చెప్పేయాలి"

ఆరాత్రంతా నల్లుల్ని చంపుతూ....దోమల్ని వేటాడుతూ....నిద్రలేమితో గడిపింది.

❊ ❊ ❊

జడనిండా ముద్దబంతి పువ్వులు పెట్టుకొని....అరచేతి మందాన పౌడర్ కోటింగ్ కొట్టి లవ్ స్పాట్‌కి చేరుకుంది సుబ్బలక్ష్మి.

అప్పటికే అక్కడ రెడీగా వున్నాడు అప్రావ్.

"అప్రావ్...."

"సుబ్బులూ...."

పరుగెత్తుకుంటూ వెళ్ళి అతని ఒడిలో కూర్చుంది సుబ్బలక్ష్మి.

ఒక సినిమాలో హీరోయిన్ యిలాగే హీరో ఒడిలో కూర్చున్నట్లు సుబ్బలక్ష్మికి బాగా జ్ఞాపకం....ఎందుకంటే....ఆసీన్ చూసి వెర్రి ఆనందంతో ఈలవేసిన ప్రేక్షకులలో తను కూడా ఒకతే....

ఆమె బరువును మోయలేక....మొర్రో.... అని మనసులోనే మూలిగాడు అప్రావ్.



నా మొదటి సినిమాలో నేను రాజ్‌కపూర్ చెప్పినట్టుగా నటించాను. ఆయన ఎలా చెపితే అలానటించాను. నా అందాలను చూపించి రాజ్‌కపూర్ సొమ్ము చేసుకున్నాడని అనడం నాకు నచ్చదు. రాజ్‌కపూర్ గొప్పరసికుడు. సౌందర్యారాధకుడు. ఆయన తీసే సినిమాలు కూడా అలాగే ఉంటాయి.

—మందాకిని

"మై డియర్ అప్పూ....నీ కోసం ఏం తెచ్చానో చెప్పూ...."

అతని కళ్ళలోకి చూస్తూ అడిగింది సుబ్బలక్ష్మి.

"చిల్లి గారెలు...."

"ఛ...."

"జాంగిర్...."

"ఛీ...."


"ఆ రెండూ కాదంటే....జిలేబి తెచ్చివుంటావు...."

"అయితే నువ్వు ఓడిపోయావు...."

నవ్వి-

"చూడు నీ కోసం ఏం తీసుకొచ్చానో...."

పమిట కొంగులో మూటగట్టుకొచ్చిన పంచదార లడ్డూలను చూపించింది.




"అమ్మో....ఎంత పెద్దగ వున్నాయో...." అంటూ రెండు లడ్డూలను రెండు చేతులలోకి తీసుకొని "నాకు పంచదార లడ్డూలు యిష్టమని నీకెలా తెలుసు?" అని అడిగాడు.

"ప్రియుడికి ఏం యిష్టమో ప్రియురాలికి తెలీదేంటీ...." అంటూ ఓరగ అతనికేసి చూస్తూ "నువ్వు నా పైటలోకి గుచ్చి చూసినప్పుడే తెలుసుకున్నాను. 'నీకు పంచదార లడ్డూలు బాగా యిష్టమని" గారాలు పోతూ అంది సుబ్బలక్ష్మి.

"సుబ్బూ మై డార్లింగ్ నువ్వెప్పుడూ యిలాగే పంచదార లడ్డూలు తీసుకురావాలి నేను తింటూ వుండాలి"

"మైడియర్ అప్పూ నువ్వెప్పుడూ యిలాగే ఐస్ ఫ్రూట్ కొనిస్తూ వుండాలి. నేను తింటూ వుండాలి."

యిద్దరూ నవ్వుతున్నారు

ఆమె నవ్వుతుంటే

పైట జారింది.

నవ్వుతూనే పైట సర్దుకుంది సుబ్బలక్ష్మి.

అయినా

జిలుగు పైట మళ్ళీ జారింది

సర్దుకుంది

జారింది

సర్దుకుంది

జారింది

అప్రావ్ చేతులతో పంచదార లడ్డూలు నలిగిపోయాయి.

"సుబ్బూ"

"అప్పూ"

యిద్దరూ లటుక్కున అతుక్కుపోయారు.

చేరువైన ఆ యిద్దరూ చెట్ల గుబురుల్లోకి దూరిపోయారు.

సుబ్బలక్ష్మి తీసుకొచ్చిన పంచదార లడ్డూలు నలిగిపోయాయి.

అప్రావ్ కొనియిచ్చిన ఐస్ ఫ్రూట్ కరిగిపోయింది.

❊ ❊ ❊

"ఓ....క్"

సుబ్బలక్ష్మి భళ్ళున వాంతి చేసుకుంది.

ఆమె కళ్ళల్లో-

పసిపిల్లాడు కేరింతలు కొడుతున్న దృశ్యం

చెట్ల గుబురులలో తను గడిపిన మధుర క్షణాల తాలూకు ఫ్లాష్‌బాక్.

సుబ్బలక్ష్మి గుండెలో-

భయం ఆనందం భయం ఆనందం

పరుగు పరుగున లవ్ స్పాట్‌కి చేరుకుంది.

"ఏమిటి డార్లింగ్ అలా వున్నావు?"

ఆమెను దగ్గరకు లాక్కుంటూ అడిగాడు అప్రావ్.

"నాకు ఒంట్లో బాపుండలేదు వాంతులవు తున్నాయి"

"అలాగా అయ్యో పాపం డాక్టర్ దగ్గరకు వెళ్ళకపోయావా"

"ఈ వాంతులకు డాక్టర్ అవసరం లేదు."

"ఎందుకనీ?"

సుబ్బలక్ష్మి గోముగా నవ్వింది. నును సిగ్గులతో మొగ్గలా ముడుచుకుపోయే కొత్త పెళ్ళి కూతురులా నవ్వింది.

తరువాత....అఫ్రాప్ గుండెల మీద తల వాల్చి....చింతకాయ కొరుకుతూ చెప్పింది.

"నువ్వు త్వరలో తండ్రివి కాబోతున్నావు అప్పూ...."

ఆ మాటలు విని అదిరి పడ్డాడు అఫ్రాప్.

"నాన్సెన్స్....నేను యిప్పుడు తండ్రివి కావడమేమిటీ....రెండేళ్ళ క్రిందటే నేను తండ్రి నయ్యాను...."

ఈ సారి వులిక్కిపడడం సుబ్బలక్ష్మి వంతయింది.

"అంటే....నీకు యిదివరకే పెళ్ళయిందా....?"

"యిద్దరు పిల్లలు కూడా...."

"మోసం....దగా...."

పిచ్చిదానిలా జుట్టు పీక్కుంది సుబ్బలక్ష్మి.

"ఈ విషయం నాకు ముందే ఎందుకు చెప్పలేదు?" ఆవేశంగా అడిగింది.

"పెళ్ళయిందా అని నువ్వడగలేదుగా...."

నిజమే....తను అడగలేదు....కాని....యింతవరకూ ఏ సినిమాలోనయినా తొలి చూపులో ప్రేమించడమేగాని....నీకు పెళ్ళయిందా....లేదా....అన్న ప్రశ్న ఏ హీరోయిన్ కూడా హీరోని అడగలేదు....అయినా....ఆ హీరోలంతా పెళ్ళికాని కుర్రాళ్ళే....మరి....తన విషయంలో ఎందుకిలా జరిగింది....? అయితే....అఫ్రాప్ హీరో కాదా....విలనా....?!"

"పెళ్ళాం బిడ్డలు వున్నవాడివి....మరి నాతో ఎందుకు తిరిగావు?" సూటిగ ప్రశ్నించింది సుబ్బలక్ష్మి.

"నువ్వు లవ్వాడమన్నావు గాని పెళ్ళాడమనలేదుగా....అందుకే లవ్వాడాను....యిప్పటికీ నువ్వంటే నాకు లవ్వే సుబ్బూ...." అంటూ ఆమెను దగ్గరకు లాక్కున్నాడు.

ఛెళ్....

సుబ్బలక్ష్మి కొట్టిన దెబ్బకి అఫ్రాప్ దవడ పళ్ళు కదిలాయి. అఫ్రాప్ బుగ్గలు బూరెలయ్యాయి. నెత్తురు కారుతున్న నోటితో ....బ్రతుకు జీవుడా....అని అక్కడ నుండి పరుగులంకించుకున్నాడు అఫ్రాప్.

అఫ్రాప్ అవతారం చూసి-

గాడిద ఓండ్ర పెట్టింది....

గజ్జి కుక్క భౌ....భౌ....అంటూ వెంట పడింది.

"మాయదారి సినిమాలు చూసి....చూసి....జీవితం ఒక రంగుల కల అని భ్రమించాను....కాని....జీవితం ఒక కత్తుల వల అని గ్రహించలేకపోయాను. "లవ్ ఎట్ ఫస్ట్ సైట్...." అనే తెలుసుకున్నాను గాని....ప్రెగ్నెన్సీ ఎట్ ఫస్ట్....? అని గ్రహించలేకపోయాను....జీవితం ఎప్పుడూ సినిమా కాదు....సినిమా కూడా జీవితం కాదు....ఓసీ....కోరలు చాచిన సినిమా రక్కసీ....నీ మాయజాలంతో నన్ను ప్రలోభ పెట్టి....నా జీవితాన్ని నాశనం చేసావుగదే....హయ్యో....నాకిప్పుడు ఏమిటి దారి....?"

గుండె పగిలేలా ఏడ్చింది సుబ్బలక్ష్మి.

సుబ్బలక్ష్మి కళ్ళలో-

అద్దం పగిలిన దృశ్యం....

ఆరిటాకు ముల్లుమీదపడి చిరిగిన సింబాలిక్ షాట్...

❁

## మల్లాది మీకో మంచి అవకాశం ఇస్తున్నారు

ఈ సారి మయూరిలో మల్లాది పాఠకులకు నచ్చిన రచనను అందించడానికి నిర్ణయించుకున్నారు.

ఇందుకు మీ సహకారం మాకు కావాలి.

ఈ క్రింది సబ్జెక్ట్స్‌లో మీ అభిమాన రచయిత మల్లాది వెంకటకృష్ణమూర్తి మీ అభిమాన పత్రిక మయూరిలో ఏ తరహా సీరియల్ రాస్తే మంచిదో మీరే నిర్ణయించండి.

మీ అభిరుచి ననుసరించి మల్లాది అదే తరహా సీరియల్ రాస్తారు.

ఈ బ్యాలెట్‌లో పాల్గొనే వారికి మంచి బహుమతులు కూడా వుంటాయి.

1. క్రైం
2. సెంటిమెంట్
3. హారర్
4. గ్లామర్
5. ఫామిలీ డ్రామా
6. సస్పెన్స్ థ్రిల్లర్
7. లవ్ స్టోరీ

పేరు.........

చిరునామా....................

[illegible]



అసత్యం చెప్పటం పిరికితనానికి చిహ్నం —జాన్సన్